## చలో కామ్రేడ్ చలో ఖమ్మం సభకు బయలుదేరిన పార్టీ నాయకులు



2 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 19, జనవరి 2026

## ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో
# పేదలకు సంక్షేమ కార్యక్రమాలు

- సీఎం రేవంత్ రెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్





2 లో..



**ఖమ్మం ,బ్యూరో /ఏదులాపురం, సూర్య మేజర్ న్యూస్ జనవరి 18:** ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావులతో కలిసి పర్యటించి మద్దులపల్లిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్
# 'నగార'
## ప్రధాన పార్టీల జోరు!

- కొత్తగూడెం కార్పొరేషన్ లో మారనున్న సమీకరణాలు..
- ఎన్నికల వ్యూహ ప్రతి యుగాలతో అడుగులు వెయ్యనున్న" బీఆర్ఎస్
- ప్రత్యేక దృష్టి సారించనున్న మంత్రి పొంగులేటి
- మేయర్ కుర్చీపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సిపిఐ నేతలు

2 లో..





## తెలుగువారి గుండెల్లో
# ఎన్టీఆర్ ఎన్నటికీ పదిలం

- ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ అనేక సంస్కరణలు చేసారు
- ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి
- విగ్రహానికి తెదేపా నాయకులు ఆరెం రామయ్య నివాళి

3 లో..



# చరిత్ర లేని వారు దేశభక్తులా



- పజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం
- ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది.
- అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు
- సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి. రాజా

3 లో..

# ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు






సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్, వైఎస్సార్ పేర్లు శాశ్వతంగా నిలిచి పోతాయని తెలిపారు. గతంలో తెలుగు వారు అంటే మద్రాసీలు అనే పేరు ఉండేదని, తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ వేదిక నుంచి వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.

పేదలు కడుపు నిండా అన్నం తినాలని ఉద్దేశ్యంతో ఆ రోజులలో రెండు రూపాయ లకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని, మన రాష్ట్ర ప్రభుత్వం నేడు మూడు కోట్ల 17 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరు పేదలందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని అర్హులు ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై మొదటి సంతకం చేయడమే కాకుండా 1300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దుచేసి, వేలాది మంది రైతులపై ఉన్న కేసులను తొలగించిన మహానుభావుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు 24 గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 52 లక్షల పేదల కుటుంబాలకు, 30 లక్షల పంపు సెట్ లకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని గతంలో వైయస్సార్ 25 లక్షల ఇండ్లు నిర్మిస్తే, గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేశారని సీఎం విమర్శించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భద్రాచలంలో శ్రీరామ చంద్రమూర్తి సాక్షిగా ప్రవేశ పెట్టామని అన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. ఏప్రిల్ నెల తర్వాత పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదలకు రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ



ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేపట్టామని అన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన మున్నేరు పాలేరు లింకు, ఎడ్యుకేషన్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, హెల్త్ కు సంబంధించి కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా అవసరమైన పరిశ్రమలను కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొని రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లాకు పరిశ్రమల పార్కు ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు నది జలాలు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తున్నాయని, ముల్కనూర్ గ్రామం వద్ద చెక్ డ్యాం నుంచి 9.6 కిలో మీటర్ల గ్రావీటి కాల్వ ద్వారా మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులకు ప్రభుత్వం 162 కోట్లతో చేపట్టామని, ఈ ప్రాజెక్టు ద్వారా 2 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తి, లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు.

గత పాలకుల పాలనలో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి ఒక ఎకరం కూడా భూ సేకరణ చేయలేదని విమర్శించారు. గోదావరి నది జలాల ద్వారా ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేశామని అన్నారు. 4వ పంప్ హౌస్ పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు.

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టిఎంసిల నీటి కేటాయింపు చేయడం జరిగిందని అన్నారు.

మున్నేరు పాలేరు నది లింక్ కేనాల్ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 120 కోట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. మున్నేరు పాలేరు లింక్ కాల్వ పనులు సంవత్సరంలోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు.

లిజిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ అతి తక్కువఖర్చుతో లక్ష యాభై వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం మున్నేరు పాలేరు లింకు పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పంచాయతీ ఎన్నికలలో ఆమోదం తెలిపిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించాలనేదే తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ఎత్తిపోత్తల పథకం సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిందని, కాల్వల నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కృష్ణ జలాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్ 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం గోదావరి జలాలను వినియోగిస్తామని అన్నారు. మంచినీటికి, సాగునీటికి ఇబ్బందులు పడుతూ కరువుతో తల్లాడిన పాలేరు నియోజకవర్గంలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి పసిడి పంటలు, పామాయిల్ హబ్ గా తీర్చిదిద్దామని అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతులు వాణిజ్య పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అన్ని గిరిజన తండాలకు రహదారులు వేసే అవకాశం, నాలుగు మండలాలకు జాతీయ రహదారులు తీసుకొచ్చే అవకాశం తనకు కలిగిందని తెలిపారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో వృథాగా కలిసే మున్నేరు నది జలాలను 9.6 కిలో మీటర్ల మేర త్రవ్వి గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ లో కలిపేందుకు 162 కోట్లతో చేపట్టిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, దీని ద్వారా నాగార్జున సాగర్ క్రింద ఉన్న లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫలితాలు అద్భుతంగా వచ్చాయని, అదే విధంగా ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీలు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరగబోయే ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ 'నగారా'.. ప్రధాన పార్టీల జోరు!



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)= కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల "నగారా" మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. కార్పొరేషన్ పై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్, సిపిఐ,బిఆర్ఎస్ పార్టీ లు పావులు కదుపుతున్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహ ప్రతి వ్యూహాలతో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో 19వ తేదీన సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేర్చుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితొ పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు విస్తృత పర్యటన చేసేందుకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ప్రణాళికల రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు కుదిరే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సిపిఐ శత వసంతోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన సందర్భంగా చర్చలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నట్లు ఆ రెండు పార్టీల నాయకులు గుసగుసలాడుకోవడం కనిపించింది. మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి చేర్చుకోవడంతో పాటు మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**- ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి.**

పలువురు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి సహకారంతో "ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు వేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించే లక్ష్యంగా ముందుకు సాగాలని మూడు పార్టీల శ్రేణులకు సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.

## చలో కామ్రేడ్ చలో ఖమ్మం సభకు బయలుదేరిన పార్టీ నాయకులు.

లక్ష్మీదేవిపల్లి , సూర్య (మేజర్ న్యూస్)-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలకు ,చలో కామ్రేడ్ చలో ఖమ్మం భారీ బహిరంగ సభకు లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ ల నుండి స్వచ్ఛందంగా వందల సంఖ్యలో బయలుదేరారు .ఈ కార్యక్రమంలో సర్పంచి లు ఉప సర్పంచ్ లు గ్రామా పంచాయితీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
సోమవారం 19, జనవరి 2026

# తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ ఎన్నటికీ పదిలం







జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)తెలుగు ప్రజల ఆరాధ్య సినీ నటుడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య,ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి రామయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అనేక పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో నటించి తెలుగు ప్రజల గుండెల్లో తన స్థానాన్ని చిరస్థాయిగా నిలిపారని పేర్కొన్నారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలిపేందుకు రాజకీయ పార్టీ అవసరాన్ని గుర్తించి తెలుగుదేశం పార్టీని వ్యవస్థాపించారని,టిడిపి ని రాష్ట్ర ప్రజలు ఆదరించారని తెలిపారు.తెదేపా ను ప్రకటించిన 9 నెలల్లోనే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని రామయ్య తెలిపారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్ అనేక సంస్కరణలు చేసారని,పేదలకు గృహ నిర్మాణాలు,రెండు రూపాయలకే కిలో బియ్యం,రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర,వ్యవసాయ విద్యుత్ మోటార్లకు రాయితీలు కల్పించారని పేర్కొన్నారు.దేశ రాజకీయల్లో ఎన్టీఆర్ తనదైన ముద్రవేశారని, భౌతికంగా ఎన్టీఆర్ దూరమైనా...తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటారని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ప్రజల ఆదరణను కోల్పోలేదని అందుకు నిదర్శనమే జూలూరుపాడు మండల కేంద్రంలో పార్టీ జెండాలు,తోరణాలతో పసుపుమయం అయిందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ లేదని మాట్లాడే వారికి నేటి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న తెదేపా శ్రేణులు అభిమానులను చూసి కనువిప్పుకలగాలని పేర్కొన్నారు.అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.తెదేపా పార్టీ నాయకులు,కాంగ్రెస్,బిఆర్ఎస్,సిపిఐ సిపిఎం,సిపిఐ ఎంఎల్ పార్టీ, పలు పార్టల నాయకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు మాజీ రాష్ట్ర అధ్యక్షులు రోకటి రంగారావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మనుబోలు కోటంరాజు,మండల కార్యదర్శి చలమల గోవిందు,టిడిపి నాయకులు రొకటి నరసింహారావు,వెంగన్నపాలెం సర్పంచ్ ఆంగోత్ రామారావు,బాళ్ల శ్రీను(వెల్డింగ్ షాప్),కొండెం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామకృష్ణ(రాము),కళ్యాణపు రమేష్,గుత్తా రమేష్,పొదిలి రామారావు,మహంకాళి కృష్ణ,స్వర్ణ నరసింహారావు,సాయిన్ని నాగేశ్వరావు,కృష్ణార్జున్ రావు,అశోక్, మంగముడి నాగేశ్వరావు,పెంటికల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర లేని వారు దేశభక్తులా



ఖమ్మం సూర్య బ్యూరో : చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్ పిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్లు త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎన్ఎస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్ను ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో, కోలంబియా, క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్, గిరిశర్మ, అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం, రామకృష్ణ పాండా, కె. రామకృష్ణ, కుల్దేవ్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కో సాబీర్ పాషా, వనజా, నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎంఎల్సి ఎన్. సత్యం, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం

### -క్రీడాకారులను అభినందించిన సర్పంచ్ కారం శివ..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని పెంట్లం గ్రామపంచాయతీలో అనిల్ మెమోరియల్ ఆధ్వర్యంలో పిసిపిఎల్ ను ఈనెల 10 నుండి క్రికెట్ టోర్నమెంట్ ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆదివారం పెంట్లం ఎస్ఆర్ టీం, నామవరం సిక్స్ రాక్స్ టీములు ఫైనల్ మ్యాచ్ జరగగా సిక్స్ రాక్స్ విజయం సాధించారు. మొదటగా క్రీడాకారులకు సర్పంచ్ కారం శివ ఆల్ ది బెస్ట్ తెలియజేసి మ్యాచ్ను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విన్నర్ కు కప్, నగదు బహుమతి ప్రధానం అందజేసి సర్పంచ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత నాలుగు సీజన్ల నుండి అనిల్ మెమోరియల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నారని, టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. టోర్నమెంట్ విజయవంతం అవ్వటానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, టోర్నమెంట్ నిర్వాహకులు, యూత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి - ముద్రగడ వంశీ



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)-సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని, భారత్ రత్న ఇవ్వాలని సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు,నాయకులు వంశీ అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక చరిత్ర అని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని సంక్షేమ పథకాలకు అధ్యుడు ఎన్టీ రామారావుని ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కాదు భారతదేశ మొత్తం ఆయన మొదలుపెట్టిన పథకాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు, ఎన్టీఆర్ చూపించిన మార్గంలోనే ముందుకు నడుస్తామని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రంలో కీలకంగా మారుతుందని ఈ సందర్భంగా వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ ప్రధాన కార్యదర్శి దేశవత్ శ్రీహరి ,బాలాజీ నగర్ వార్డు మెంబర్ మనుబోతుల అఖిల్, సీనియర్ నాయకులు కారు నర్సన్న, మైపా బాలరాజు, వేమూరి సల్మాన్ రాజ్, దగ్గుల లింగయ్య, కోపేలి రవి, ఇసుకపల్లి శీను, శ్యామ్ తీవరి,దాసరి గోపాలకృష్ణ, పొదిలా శ్యామ్,కామ ప్రణయ్, నవీన్, మామిడాల భాస్కర్, సన్నీ, శ్రీవెడ్, గోగేలా రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వన్ మ్యాన్ ఆర్మీ గా జూపల్లి..

- మహాకూటమికి కీలక నేత ఇంట్లో జరిగిన సమావేశాలు...?
- జూపల్లి ఆలోచన ఏంటో అర్థం కాక సతమతమవుతున్న విపక్షాలు
- కాంగ్రెస్ లోకి భారీగా చేరనున్న విపక్ష శ్రేణులు
- ప్రతి వార్డు నుండి చేరికలు ఖాయమైనట్లు విశ్వాసనీయ సమాచారం







**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )–** అశ్వరావుపేట మున్సిపాలిటీకి ఎన్నికల వేడి తాకింది. మొట్టమొదటి మున్సిపాలిటీ కావడంతో ప్రతి ఒక్క ఆశావాహులు ఎవరు ప్రయత్నాల్లో వారు ఉండగా విపక్షాలు జూపల్లి వ్యూహం తెలిసిన తర్వాతే రంగంలోకి దిగుతామన్నట్లు పావులు కదుపుతున్నాయని విశ్వసనీయ సమాచారం. రిజర్వేషన్లు మొత్తం అన్ని వర్గాల్లో నిరాశని చూపించినప్పటికీ అయినా సరే ఒకటిగా పోరాడుతం అంటున్న జూపల్లి అనుచరులు. అశ్వరావుపేట మొత్తం 22 వార్డులుగా ఉన్న విషయం తెలిసిందే. అటువంటి సమయంలో అశ్వారావుపేట ఆశావాహులంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. చేరికలకు రంగం సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది ప్రతి వార్డులో విపక్షాలలో ఉన్నటువంటి మెయిన్ క్యాడర్ జూపల్లి వర్గంలో చేరుదామని పావులు కదుపుతున్నారని ఇప్పటికే మంతనాలు జరిగాయని, తెలుస్తున్న సంగతి.

**– అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఏజెండాగా కాంగ్రెస్**

అశ్వరావుపేట గత 20 సంవత్సరాల్లో ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి చేసి ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉన్నదని ప్రజలకు తాము చేసిన మంచే ప్రజలు తమని విజయ తీరాలకుతీసుకువెళ్తుందని ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్ విజయం ఖచ్చితమని అధికార పక్షం ధీమా వ్యక్తం చేస్తుండగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జూపల్లి రమేష్ వ్యూహాలు కీలకం కానున్నట్లు ప్రజాక్షేత్రంలో వినికిడి

**– మహాకూటమితో ముప్పు పొంచి ఉందాలి...?**

మహా కూటమిగా కొన్ని ప్రధాన పార్టీలు ఏర్పాటు కావడం తథ్యమని సంకేతాలు ఇస్తూ విపక్ష పార్టీ కీలక నేత ఇంట్లో సమావేశాలు జరిగినట్టు సమాచారం. ఒకవేళ మహాకూటమి ఏర్పడిన కూటమిలో ఉండే కీలక నేతలే ప్రతి వార్డులో విభిన్న స్వరం వినిపిస్తూ అధికార పక్షం జూపల్లి వర్గం వైపు ఆసక్తి చూపి మరింత బలం పెంచే విధంగా వారికి వారు సొంత నిర్ణయాలు తీసుకుంటూ కొన్ని వర్గాలు అయితే ఇప్పటికే జూపల్లి రమేష్ బాబు తో మంతనాలు చేస్తూ మున్సిపాలిటీలో గెలుపే పద్యమని మీ వెంటే మా ప్రయాణమని హామీ ఇస్తున్నారు. ఈ చేరికల కార్యక్రమం ముందు ముందు అతి తక్కువ రోజుల్లోనే జరుగుతున్నట్లు సమాచారం.

**– మహా కూటమి బలబలాలు ఏంటో..?**

విపక్షంగా ఉన్నటువంటి పార్టీలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి మున్సిపాలిటీని కైవసం చేసుకుందామని ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ అందులోనే కొందరు జీర్ణించుకోలేక మనసులో ఉన్న భావాలను వ్యక్తం చేయలేక ఎటుతేలనీ పరిస్థితుల్లో ఉన్నట్లు సమాచారం. అసంతృప్తిగా ఉన్నవారు తమ భావాలను బయటకు చెప్పకపోవడం, వేరే వర్గాలతో సంప్రదింపులు జరపటం, కొంత నష్టం ఏర్పడే అవకాశం స్పష్టంగా కనబడుతుంది. అంతా ఒక తాటిపై వెళ్తే పోటీ గట్టిగా ఇచ్చే అవకాశం ముందేమో గాని, ఎవరి మనసులో వారు విభిన్న ఆలోచనలతో ఉన్నట్లు సమాచారం.

**– ప్రజా ఆలోచన విధానం**

ప్రతి ఎన్నికలో విభిన్న తీర్పును అందించే అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు చాలా తెలివిగా ఆలోచించే తమ ఓటుని వినియోగించుకుంటూ ఉంటారు ఎటువంటి సందేహం లేదు గత ఎన్నికలు ఆ సంకేతాలను ఆ తీర్పులను నాయకులకు ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉన్న అశ్వరావుపేట ప్రజానీకం ఈసారి కొందరిని సంప్రదించగా నడిచే బస్సుతోనే ఎవరైనా ప్రయాణం చేస్తారు అని వారి మనసుల్లో, ఆలోచనల్లో జీవించకు పోయింది అని సమాచారం

# తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్కు నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

- పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసిన మహనీయుడు
- ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు ఇవ్వాలి
- కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల కుమార్



కొత్తగూడెం( )= తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఆ పార్టీ అభిమానులు శ్రేణులు ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని సెవెన్ హిల్స్ సెంటర్లో గల విగ్రహానికి, మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయడమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు గుడ్డ, నీడ అనే నినాదంతో ఎంతోమంది పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుజాతి కీర్తిని. ప్రపంచ నలుమూలల విస్తరింపజేసిన గొప్ప నాయకుడన్నారు. పటేల్,పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన గొప్ప నేత, నందమూరి తారక రామారావుని, దేశం లోనే మొట్ట మొదట సారి ఆస్తి లో ఆడపిల్లలకు సామాన హక్కు కలిపించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు, ఎండీ. అక్బర్ పాషా, మన్నేపల్లి. కోటయ్య ఆహ్వానం మేరకు, టీడీపీ. నేతలు. ఎండీ. అక్బర్ పాషా, మన్నేపల్లి. కోటయ్య, వేముల. కిరణ్, సందీప్. దుర్గ, కాంగ్రెస్ నేతలు, ఎండీ. పాషా భాయ్, రాంజీ, ఎండీ. అక్బర్, షేర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన కోనేరు పూర్ణ

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ప్రముఖులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోనేరు పూర్ణచంద్రరావు మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు చిరుస్మరణీయంగా ఉంటాయన్నారు. ఈ నివాళుల కార్యక్రమంలో పలువురు అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.



# హెచ్డబ్ల్యూపి కాలనీలో పిచ్చి కుక్కల సైర్య విహారం

**ప్రార్థనకు వెళ్లిన నాలుగేళ్ల బాలుడిని వెంటాడిన కుక్కలు**
**తలకు బలమైన గాయం రక్తస్రావంతో ఎస్ డి అపాన్.**

అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్ . మండల కేంద్రంలో భారజల కర్మాగార కాలనీలో చిన్నారులపై పిచ్చికుక్కల సైర్య విహారం.వివరాల్లోకి వెళితే శు క్రవారం గోదారి కాలనీలో అరిఫ్ తన నాలుగు సంవత్సరాల బాలుడు ఆఫాన్ తన క్వార్టర్ పక్కన ఉన్నటువంటి మసీదుకి వెళ్లే క్రమంలో పిచ్చికుక్కలు వెంటాడి గాయపరిచాయి, అదే క్రమంలో స్నేహితుడి కోసం మరో ముగ్గురు చిన్నారులు వెంబడించగా వారిని స్వల్పంగా గాయపరిచాయి.శుక్రవారం ఉదయం భయానక ఘటన చోటుచేసుకుంది. మసీద్‌కు ప్రార్థనల కోసం వెళ్తున్న కాలనీ వాసులను వీధి కుక్కలు అకస్మాత్తుగా వెంటాడి దాడికి ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఏమి జరుగుతుందో అర్థం కాక ప్రజలు పరుగులు తీశారు.చిన్నారులు, వృద్ధులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాలనీలో గత కొద్ది రోజులుగా వీధి కుక్కల సంఖ్య పెరగడంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది.మసీద్‌కు



వెళ్లే ప్రధాన మార్గంలోనే ఈ ఘటన జరగడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ప్రార్థనకు వెళ్లడం కూడా సురక్షితం కాదా?” అని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కుక్కల నియంత్రణపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే వెంటనే చర్యలు చేపట్టాలని, వీధి కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని, కాలనీలో భద్రత కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల స్పందన ఆలస్యం అయితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడతారా? లేదా మరో ఘటనకు ఎదురుచూస్తారా? ఈ విషయంపై ప్లాంట్ యాజమాన్యం, పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వాటిని నివారించాలని వారు తెలియజేశారు.



# మున్సిపల్ 'నగారా'.. హస్తం జోరు!

-పాలేరులో మారుతున్న సమీకరణాలు.. కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస,- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన గుర్రాలపాడు నేత బుర్ర మహేష్





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**ఆపరేషన్ ఆకర్ష్.. లక్ష్యం ఏదులాపురమే!**

రాబోయే ఎన్నికల్లో ఏదులాపురం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయ కులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, తీగల శివ, దుంపల నాగరాజు, బొబ్బల రాంబాబు, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# పాముకు కోరల్లో విషం.. విపక్షానికి ఒంటి నిండా విషమే!

- మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి : మంత్రి పొంగులేటి, - 69 శాతం పంచాయతీల స్ఫూర్తితో పట్టణాల్లోనూ పాగా వేద్దాం
- పేదవాడి పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం.. విపక్షాల కారుకూతలు నమ్మొద్దు
- మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు 'సీఎం రేవంత్ణ శ్రీకారం








ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

"పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.

**ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది!**



అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలి. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**వృథా జలాలకు అడ్డుకట్ట.. సాగుకు భరోసా**

జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

**కార్యకర్తలే నా బలం..**

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

## తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా!



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులౌ ఆత్మీయ ఆతిథ్యరౌ సంప్రదాయ పరిమళరౌ ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.

**- సీఎం ఫిదా**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. "భోజనం అదిరిందౌ ఆతిథ్యం మెరిసింది" అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసౌనోరూరించే రొయ్యల ఇగురౌచేపల కూరౌ అదిరిపోయే మటన్ ఫ్రైౌప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.

**- వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి**

ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.

**మాంసాహారం... శాఖాహారం రెండూ విశేషమే**

మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్--కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**శాలువా సత్కారం...హస్తకళా బహుమతి**

భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు,మంత్రిసోదరుడుపొంగులేటిప్రసాద్ రెడ్డి బహూకరించారు.

## బిఆర్ఎస్ బొంద పెట్టాలని టిడిపి శ్రేణులకు సీఎం పిలుపు..

-బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని టీడీపీ శ్రేణులుకు సీఎం పిలుపు..



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని టీడీపీ శ్రేణులుకు సీఎం పిలుపు.. ఏదులాపురం మున్సిపాలిటీలోని ఆదివారం మద్దులపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో టీడీపీ శ్రేణులు జెండాలతో సభలో నినాదాలు చేశారు. జై టీడీపీ.. జై రేవంత్ అంటూ నినాదాలు చేశారు. సీఎం ప్రసంగం మొదలు పెట్టిన మొదలు పూర్తయ్యే వరకు వారు నినాదాలు చేశారు. టీడీపీ కార్యకర్తలను చూసిన సీఎం వారికి అభివాదం చేశారు. ఆయన ప్రసంగం మధ్యలో టీడీపీ సీఎం చంద్రబాబును హైద్రాబాద్ కు రాకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డకున్నారని వారిని తరిమికొట్టే బాధ్యత టీడీపీ తమ్ముళ్లే తీసుకోవాలని వారికి సూచించారు. గ్రామాల్లో బీఆర్ఎస్‌ను బొందపెట్టే బాధ్యత టీడీపీ తమ్ముళ్లే తీసుకోవాలని ఆసక్తికరమైన వాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా నినాదాలు మార్మోగాయి. ఏదీఏమైనా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ సభ నిర్వహించడం సభలో టీడీపీ శ్రేణులు జెండాలతో స్వాగతం పలకడంతో కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశంగా మారే అవకాశం ఉంది.

సూర్య
సోమవారం 19 జనవరి 2026

## అందరివాడు మన ఎన్టీఆర్: శెట్టి



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

తెలుగు దేశం పార్టీ నిర్మాత అందరి అభిమానపాత్రుడు అన్న ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు,నల్లమల వేణు, సోమారపు ఉపేందర్ రెడ్డి, కొడాలి రత్నాకర్, బత్తుల బసవపున్నయ్య, పొదిల శ్రీనివాసరావు తదితరులు.. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారము ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దని తెలుగు జాతి వున్నంత వరకు ఎన్టీఆర్ అందరి మనసులలో స్థిరంగా నిలిచివుంటాడని అన్నారు.. సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ దని తెలిపారు.. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది..

# ఖమ్మంపై ఎగసిపడిన ఎర్రకెరటం

- ఎర్ర సముద్రాన్ని తలపించిన భారీ ర్యాలీ
- నాయబజార్ నుంచి సభస్థలివరకు కథం తొక్కిన కామ్రేడ్స్
- ఆకట్టుకున్న కోలాటాలు, కామ్రేడ్స్ నృత్యాలు, డీజే పాటలు






ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన (భారతకమ్యూనిస్టు పార్టీ) సి.పి.ఐ వందేళ్ల ఉత్సవానికి ఎర్ర సైన్యం తరలివచ్చింది. నాయబజార్ కళాశాల నుంచి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీను, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, బోసు, కలివేని శంకర్, ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ అరుణవర్ణాన్ని పులుముకుంది. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కొన్ని రాష్ట్రాలతో పాటు పాలేరునియోజకవర్గానికి చెందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ఎర్ర చీరలు, కామ్రేడ్స్ ఎర్ర చొక్కాలను ధరించి, ఎర్రజెండాలను పట్టుకొని కథం తొక్కారు. ఇక్కడ నుంచి సాగిన ర్యాలీ ఎస్.ఆర్.బి.జె.ఎన్.ఆర్ గ్రౌండ్లో లోని సభ స్థలివరకు పాదయాత్రగా సాగింది. ఆద్యంతం ర్యాలీ జై సిపిఐ లాంగ్ లీవ్... లాంగ్ లీవ్ అంటూ నినాదాలతో రహదారి హోరెత్తింది. భారీగా తరలివచ్చిన ర్యాలీతో పులుముకున్న అరుణవర్ణం సాక్షిగా ఎర్ర సముద్రాన్ని తలపించింది. అలాగే వరంగల్ క్రాస్రోడ్డు నుంచి పెద్ద ఎత్తున్న ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీఓటు ఆక్సీజన్ పేపర్ బ్లాస్ట్ ద్వారా ఎరుపుమయం చేశారు. ఈ నేపథ్యంలో డీజే పాటలు, కోలాటాల నడుమ కామ్రేడ్స్ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే సముద్రాన్ని తలపించేలా తరలివస్తున్న ర్యాలీని బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాదారులు, రోడ్లపై ఉన్నవారు, నివాసితులు తమ సెల్ఫోన్లలో ఫోటోలు తీసుకున్నారు. దిక్కులు పిక్కటిల్లేలా సాగిన ప్రదర్శనతో కమ్యూనిస్టులు తమ బలాన్ని చాటుకున్నారనే చెప్పాలి.

### ఖమ్మం రూరల్ నుంచి పదివేలు...

చరిత్రలో నిలిచిపోనున్న వేడుకకు ఖమ్మం రూరల్ మండలం నుంచి పదివేల మంది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామాలు ఫ్లెక్సీలు, తోరణాలు, కామ్రేడ్స్ ధరించిన ఎర్ర చీరలు చొక్కాలతో ఎరుపెక్కాయి. ద్విచక్ర వాహనాలకు కట్టుకున్న ఎర్రజెండాలతో పురవీధులన్నీ ఎర్ర శోభను సంతరించుకున్నాయి. సిపిఐ మండల పార్టీ తో పాటు ఆయా శాఖల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం.... సీఎం రేవంత్ రెడ్డి

-నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
-108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
-162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
-45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
-25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
-19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
-ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి





ఖమ్మం (సూర్య బ్యూరో):



విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.

### పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం

మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని, ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు.విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు.నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. లిరెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లినర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి





నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 19 జనవరి 2026

# వైరాలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

## -వైరాపట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో

వైరా సూర్య ఆర్సి :--

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గా పక్కన ఎన్టీఆర్ . విగ్రహానికి.పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ వైరా టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు లేచి ఘనంగానే నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఇన్చార్జి చెరుకూరు చలపతి . ఈ కార్యక్రమంలో మండల. అధ్యక్షుడు కిలారు సురేందర్. కార్యదర్శి గాలి రామకృష్ణ మరియు వైరా పట్టణ కార్యదర్శి గుడ్ల నాగేశ్వరావు . వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వర్.మందడపు మసూదన్ రావు. పట్టణ అధ్యక్షుడు పమ్మి అర్జున్ రావు ఎస్సీ సెల్ నాయకుడు తమ్మి సతీష్ మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రదీప్ చావ కాంతారావు బీసీ సెల్ నాయకుడు కోటి దాసు తెలియజేసి మహిళా అధ్యక్షురా లు. తోటకూర భారతి కొండబోలు లింగమ్మ సభ్యులు . చావ రాణి.. కట్టా నరసింహారావు.మండల ఉపాధ్యక్షులు రుద్రాక్షల ఉదయ్ కుమార్ తెలుగు యువత మండల అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ పాల్గొన్నారు మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతి. మాట్లాడుతూ బడుగు





బలహీన వర్గాల కోసం . ఏర్పడిన . తెలుగుదేశం పార్టీ రైతుల కోసం మరియు మహిళా హక్కుల కోసం పోరాడిన ఏకైక. పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల పార్టీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళు లర్పించడం జరిగినది.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు ఎన్.టి.ఆర్

## -ఎన్టిఆర్ కు భారత రత్న ప్రకటించాలి

## -యువజన నాయకులు చింత నిప్పు కృష్ణ చైతన్య

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా వారధి ఫౌండేషన్,గురుదక్షిణ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ,చింత నిప్పు కృష్ణ చైతన్య ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన నందమూరి తారక రామారావు కు భారత రత్న అవార్డు ఇవ్వాలని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని అన్నారు.



# చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు

## - ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. వివెం బంజర్ రింగ్ సెంటర్ లో గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులతో పాటు పార్టీలకతీతంగా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చలసాని ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళ్లు అర్పించి పేదలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభిచారు. ఈ సందర్భంగా చలసాని ఝాన్సీ మాట్లాడుతూ... తెలుగు పేద ప్రజలకు ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని అన్నారు. ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల ఉద్ధరణకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్న మహనీయుడు ఎన్టీ రామారావు వని కొనియాడారు. తెలుగుజాతి కీర్తిని దేశంలోనే కాక ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన యుగ పురుషుడని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కనగాల సాంబశివరావు ఆధ్వర్యంలో రింగ్ సెంటర్లో









ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కనగాల సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీ రామారావు పేరు, ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు ప్రతి తెలుగు వాడి గుండెలో నిలిచిపోతాయని అన్నారు. చలనచిత్ర రంగంలో రాణించి అగ్ర కథానాయకుడిగా ఎదిగి తెలుగు ప్రజల కష్టసుఖాలను దగ్గరగా చూసి తెలుగు జాతి, పేద ప్రజల అభ్యున్నతికి తెలుగు దేశం పార్టీని స్థాపించారని అన్నారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రిగా ఎన్నికై అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రతి తిరిగి వారి గుండెల్లో తెరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. అడవి మల్లెల గ్రామంలో సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల సభకు తరలివెళ్లిన శ్రేణులు

నేలకొండపల్లి సూర్య

మేజర్ న్యూస్



ఖమ్మం లో ఆదివారం జరిగిన సీపీఐ వందేళ్ల సభ కు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.కోలాటం, డప్పు వాయిదాలతో, నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకులు వేషదారణలో యువత అగ్రభాగం న నిలిచారు. బాణా సంచాలు కాల్చి....ఎర్ర జెండా చేత పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్,మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు,సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్,కాశబోయిన అయోధ్య,పోలంపల్లి నారాయణ,కృష్ణంరాజు, కుంచం బిక్షం,నళిని తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై స్పందించిన తండ్రావినోద్ రావు

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్



ఆదివారం ఖమ్మంలో సీపీఐ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఖమ్మంలో బీజేపీ ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా గెలుచుకోలేదని, అలాగే బీజేపీని పూర్తిగా తుడిచిపెట్టాలని ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం రాజకీయ ఆత్మవిశ్వాసం కాదు --- రాజకీయ అసహనం మరియు నిరాశకు నిదర్శనం.బీజేపీ అనేది ప్రసంగాలపై ఆధారపడే పార్టీ కాదు.బీజేపీ అనేది సంస్థాగత శక్తి, సిద్ధాంత నిబద్ధత, ప్రజల విశ్వాసంపై నిలిచిన పార్టీ.ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గంలో బీజేపీకి 1.20 లక్షలకుపైగా ఓట్లు వచ్చాయి.ముఖ్యంగా, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని దాదాపు 99 శాతం బూత్‌లలో బీజేపీ ఓట్లు పొందడం ఒక చారిత్రక విజయం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ని అవమానించేలా మాట్లాడడం, అలాగే రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలంటూ పిలుపునివ్వడం ద్వారా కాంగ్రెస్--సీపీఐల దేశవిరోధి రాజకీయ ధోరణి మరోసారి బట్టబయలైంది.ఇదే సభలో “మోదీ భద్రాచలం రామమందిరానికి నిధులు ఇవ్వలేదు” అనే వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవాలు, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం.దేశ చరిత్రలోనే తొలిసారిగా దేవాలయాలు, తీర్థక్షేత్రాల పునరుజ్జీవనాన్ని జాతీయ విధానంగా చేపట్టిన నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ . వాస్తవాలు:1 ప్రసాద్ పథకం ద్వారా భద్రాచలం అభివృద్ధికేంద్ర ప్రభుత్వం ప్రసాద్ (పిలిగ్రిమ్ రిజర్వేషన్ మరియు స్పిరిచువల్ అగ్మెంటేషన్ డ్రైవ్) పథకం కిందభద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి సుమారు ?90 కోట్లు మంజూరు చేసింది.ఇవి ఆలయ మౌలిక సదుపాయాలు, భక్తుల సౌకర్యాల కోసం కేటాయించిన నిధులు. రైల్వే కనెక్టివిటీ - మోదీ ప్రత్యక్ష చొరవ,2022లో ప్రధానమంత్రి భద్రాచలం రోడ్ సత్తుపల్లి రైల్వే లైన్‌ను ప్రారంభించారు,దాదాపు 1000 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ ప్రాజెక్ట్ భద్రాచలం వంటి పుణ్యక్షేత్రానికి గణనీయమైన ప్రాధాన్యం ఇచ్చింది. రామాయణ సర్క్యూట్ - అయోధ్య నుంచి భద్రాచలం వరకుకేంద్ర ప్రభుత్వం రామాయణ సర్క్యూట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.దండకారణ్యం, పర్ణశాల, సీతావాగు, భద్రాచలం- ఇవన్నీ ఈ ఆధ్యాత్మిక మార్గంలో కీలక భాగాలు.భద్రాచలాన్ని అయోధ్య తరహా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఇప్పటికే అమలులో ఉంది. భద్రాచలం ఆలయానికి ప్రసాద్ పథకం కింద పూర్తి స్థాయి ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ఎప్పుడైనా పంపిందా?నా తెలిసినంతవరకు, ఈ రోజు వరకూ అలాంటి ప్రతిపాదనను సరిగా పంపిన ప్రయత్నం కూడా చేయలేదు.ప్రతిపాదన పంపకుండా, నిధులు కోరకుండా, ఆ తర్వాత కేంద్రంపై నిందలు వేయడం - భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు చేయడమే. భద్రాచలం రాముడు రాజకీయాలకు అతీతుడుభద్రాచలం శ్రీరాముడు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం.ఆయన పేరుతో అబద్ధాలు ప్రచారం చేయడం, ఆధ్యాత్మిక విశ్వాసాలను రాజకీయ లబ్ధికి వాడుకోవడం తగదు.ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో కాశీ, కేదార్‌నాథ్, ఉజ్జయిని, అయోధ్య వంటి అనేక ఆలయాలు పునరుజ్జీవించాయి.భద్రాచలం కూడా అదే ఆధ్యాత్మిక దృష్టిలో భాగమే.ప్రజలకు నా విజ్ఞప్తి:ఈ విధమైన అబద్ధపు అంచనాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నమ్మవద్దు.ఖమ్మం జిల్లాలో బీజేపీ బలంగా ఎదుగుతోంది.రాబోయే రోజుల్లో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీజేపీ ఎదుగుదల కళ్లకు కనిపించే విధంగా స్పష్టంగా ఉంటుంది.బీజేపీ ప్రయాణం ఖమ్మంలో ఇప్పుడే ప్రారంభమైంది.దాన్ని ఏ ప్రసంగమూ, ఏ బెదిరింపూ ఆపలవు.బీజేపీ ఎదుగుతుంది --- ఖమ్మం చూస్తుంది.తండ్రా వినోద్ రావు అన్నారు.

# ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహించటం అభినందనీయం

**-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**-ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన**

**-ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు**



**వైరాసూర్య ఆర్సి:--**

ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అభినందించారు.. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్,టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది.. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు..వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్, ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు.. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.. కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.. పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.. ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు..ఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో, సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి





వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. . ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా కొన్ని ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.. పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు.... ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ష్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల కోసం కాదు మధిర ప్రజల కోసం పని చేయండి

**- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక బోడెపుడి భవన్ లో పాపినేని రామ నర్సయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర పట్టణ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన ఇబ్బందులతో సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన అధికార పార్టీ నాయకులు పట్టనట్లుండి నేడు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలపై ఎక్కడి లేని ప్రేమను వలకబోస్తూ హడావిడి చేయడం మరలా ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలను గాలికి వదిలేయడం పరిపాటిగా మారిందని అన్నారు. నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఇంతకాలం సమయం ఎందుకు పట్టిందో సరైన సమాధానం బట్టి విక్రమార్క గారు చెప్పగలరా? పట్టణంలో సందు గొందులలో ధ్వంసమైన రోడ్లకు నేడు తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులను ఇంతకాలం వరకు ఎందుకు చేయలేదు చెప్పగలరా? ఎన్నికల ముందు మధిర పట్టణంలో మీరు ఇచ్చిన హామీలు రైతుల సాదా బైనామాలు, కూలీలకు వంద రోజుల పని, మధిర పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ,కొత్త పెన్షన్లు ,మహిళలకు నెలకు 2500? , విలేకరులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అన్ని నీటి మీద రాసిన రాతల మాయమైపోయాయి. నేడు మళ్లీ మధిర మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కొరకు ఇచ్చిన హామీలను మరిపించే విధంగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టడం ఎన్నికలు అయిపోయిన వెంటనే పనులను అటక ఎక్కించడం ప్రజలు తమ అనుభవం ద్వారా గుర్తించారు. కాబట్టి పదేపదే ఉచిత హామీలను ప్రజలు నమ్మరని గమనించిన అధికార పార్టీ నాయకులు ఆగ మేఘాల మీద సిపిఎం చేసిన ఆందోళనలకు స్పందించి దిగిరాక తప్పలేదని అన్నారు. మధిర పట్టణంలో ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని దశల వారి ఆందోళనలు నిర్వహించడం జరిగింది. రైతుల రుణమాఫీ చేయాలని సాదా బయినామాలు సమస్య పరిష్కరించాలని. చిల్లర వర్తకుల సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే సిపిఎం పార్టీని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మధిర మున్సిపాలిటీ ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి మదపల్లి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితమే 100 పడకల హాస్పిటల్ ప్రారంభానికి సిద్ధమైందన్నారు.సందుల్లో గొందుల్లో యుద్ధ ప్రాతిపదికన గుంటలు పూడ్చే ప్రక్రియ సిపిఎం ఆందోళన ఫలితమే అని అన్నారు.పట్టణంలో పలు సమస్యలపై ఆందోళన నిర్వహించి సమస్యల పరిష్కారంలో ముందుండే సిపిఎం ను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం పొత్తు ఖరారు**

రాబోయే మధిర మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్, సిపిఎం పార్టీ లు కలిసి పోటీ చేస్థాయి అని ఆ యా పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రాథమికంగా సిపిఎం పార్టీ ఆఫీసు నందు ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు సిపిఎం నాయకులు కలసి మున్సిపల్ ఎన్నికల పోటీ లలో వార్డుల వారీగా చర్చించారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు దొండపాటి నాగేశ్వరరావు బట్టు పురుషోత్తం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి నాయకులు వత్సవాయి జానకి రాములు బంధం శ్రీనివాసరావు తెలాకుల శ్రీనివాసరావు టీఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య ఓట్ల శంకర్రావు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఖబడ్దార్ ఎబిఎన్ రాధాకృష్ణ

**-మచ్చలేని రాజకీయ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు.ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తొలి పలుకులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై మీకున్న అక్కసుతో లేనిపోని కథనాలు వండివడ్చారు ప్రజాపాలన తో రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏర్పుల మురళి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకులు భట్టి విక్రమార్క దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి ఉన్నతమైన పదవిలో ఉండటం ఇష్టం లేకే మీ దొర అహంకారంతో బడుగు బలహీన వర్గాల నాయకుడు భట్టి పై కావాలని పని కట్టుకుని ఇష్టారాజ్యంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోబోరని భేషరతుగా క్షమాపణలు చెప్పాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి డిమాండ్ చేశారు

# ఘనంగా ఎన్ టీ ఆర్ వర్ధంతి

**- పలు గ్రామాలలో అన్నదానం ప్రారంభించిన తాత సుధాకర్**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం మండల లో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాత సుధాకర్ రావు పలు గ్రామాలలో వున్న ఎన్ టీ ఆర్ విగ్రహాల కు కార్యకర్తలు మధ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల కేంద్రము లో వున్న ఎన్ టీ ఆర్ విగ్రహాశీ తో పాటు చిన్నమునగాల,పెద్దగోపతి, అమ్మపాలెం,తనికెళ్ళ గ్రామాలలో ఉన్న విగ్రహాల వద్ద ఎన్ టీ ఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా అధ్యక్షులు తాత సుధాకర్ రావు మాట్లాడుతూ.. .తెలుగ ుదేశం పార్టీ కి పూర్వవైభవం వస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దామ శ్రీను, పెద్ద గోపతి సర్పంచ్ వెలనాటి సునీత,బండారుపల్లి భాస్కర్, ఎస్కే సైదు లు,రామ మల్లయ్య,కొమ్మిని సత్యం,కోసూరి సత్యం, వెంకట లాలు ,వెంకన్న,తిప్పతి బీరయ,శ్రీను,మాలత్ సీతారాములు, దానెలు ,ముళ్ళ గిరి నవీన్,రమేష్, గోసు హనుమాన్,చింతలమురళి,గిరి పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శత వసంత సభకు తరలిన సిపిఐ పార్టీ శ్రేణులు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 18 :**



ఖమ్మంలో సిపిఐ పార్టీ శతవసంత ముగింపు సభకు కల్లూరు సిపిఐ పార్టీ శ్రేణులు కార్మిక సంఘాలు వారు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేణు రాంబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలకు వెన్నంటి ఉన్న ఉంటున్నది ఎర్రజెండా పార్టీ వారని అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ కుమారి, అనూష మధ్యాహ్న భోజన మధ్యాహ్న భోజనం సంఘ నాయకులు వెంకటలక్ష్మి పాఠశాల స్వీపర్ల సంఘ నాయకులు మలేఖ ,రేణుక, కమలమ్మ ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు మున్సిపాలిటీ సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణం పై నాయకులు దృష్టి పెట్టాలి

## -భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు జ్వాలా





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల పదాధికారుల సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలోఏర్పాటు చేయటం జరిగింది.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు.మండల ప్రభారి జ్వాలా నరసింహారావు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న మండలం నేలకొండపల్లి అని సంతొషం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం కోసం మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ నాయకత్వాన రానున్న రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.పూర్తి స్థాయిలో పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త ప్రజలోకి తీసుకెళ్లాలని. పిలుపునిచ్చారు.అవగాహన లేకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఉపాధి హామీ పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ప్రతి కార్యకర్త దానిని తిప్పి కొట్టాలని సూచించారు.రాష్ట్రములో రానున్న రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ రానున్నదని అన్నారు.అంతేకాకుండా యువకులు పెద్ద ఎత్తున మండలంలో బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు.స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ, మండల నాయకులు గేల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్,గేల్లా సురేష్,కందరబోయిన వెంకటరమణ,కొండ హర్షవర్ధన్,బానోత్ శ్రీని వాసరావు,జోగుపర్తి నారాయణ రావు ,కొదమగుండ్ల స్వామిదాస్,కందరబోయిన గోపి,దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్,పిట్టల సూరిబాబు,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమల సమస్యల పై బీర్ల ఐలయ్య కు వినతి

## – సర్పంచ్ లకు ఘన సన్మానం చేసిన రాష్ట్ర కురుమ సంఘం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



ఖమ్మం జిల్లా కురుమ సంఘం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కురుమ సంఘం నాయకులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లను జిల్లా కురుమ సంఘం తరుపున వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఏం ఎల్ సి ఎగ్గే మల్లేశం అధ్యక్షన హైద్రాబాద్ లోని నాగోలు లో గల బీరప్ప పంక్షన్ హాల్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన కురుమ సశీఘ సర్పంచ్ లకు సన్మానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై న ఖమ్మం జిల్లా లో గెలుపొందిన సర్పంచ్ లను,ఉప సర్పంచ్ లను శాలువలతో ఘనంగా సన్మానించి మెమోంటో లను ప్రదానం అభినందించారు.తొరలో జరగ బోవు మున్సిపాల్టీ ఎన్నికల్లో,ఎంపీటీసీ,జడ్పీటిసి ఎన్నికలో పోటీచేసే అభ్యర్థులను గెలిపించి సత్తా సాటలని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమం అనంతరం ప్రభుత్వ విప్ గౌ,,బీ ఐలయ్య ను కలిసి సంఘా భవన నిర్మాణం కోసం 5కుంటల స్థలాన్ని ఖమ్మం నగరంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇప్పించాలని,ఉన్నతమైన విద్య కోసం విదేశాలకు వెళ్లే వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేయాలని కోరారు.స్పందించిన బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి న తను స్థానిక మంత్రుల దృష్టి కి తీసుక వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.నిరు పేద విద్యార్థుల కు ప్రభుత్వం తో పాటు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు చిన్నం మల్లేశం, ప్రధాన కార్యదర్శి పగడాల మధు,గౌ,,సలహాదారులు మాయారా గంగయ్య, నర్రి మారయ్య,అడ్వకేట్ బండారు నరేష్,సర్పంచ్ లు సవళ్ల నాగేశ్వరావు,చింతల మహాల క్ష్మి శ్రీను,దేవర వాసుదేవరావు ,పార్థసారథి పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామంలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు..

## – అన్నదానాన్ని నిర్వహిస్తున్న తెలుగుదేశం తమ్ముళ్లు కార్యకర్తలు అభిమానులు..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిట కారేపల్లి జనవరి 18ఊస్వర్గీయ నందమూరి తారక రామా రావు యుగపురుషుడు అని ,తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మండల టిడిపి అధ్యక్షులు మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సింగరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పేద ప్రజలు పట్టడం కోసం దొరకని రోజుల్లో ఆయన రాష్ట్రంలో గెలిచాక రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేద ప్రజలకు దేవుడయ్యాడు. నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచిమేదరి వీర ప్రతాప్ (టోనీ)ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యమ్మ,వార్డు సభ్యులను ,పాత్రికేయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండెపూడి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ టోనీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పంచాయితీ పాలకవర్గం పచ్చుదనం, పారిశుభ్రత ˇకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలుగు జాతి ఆత్మగౌం ˇవమే నినాదంగా పార్టీని స్థాపి ంచి,పాలనాపరమైన నిర్ణయా లలో కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఎన్టీఆర్ రాజకీయాలలో తనదైన ముద్రవేశారన్నారు.నేటికీ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే గ్రామస్థాయిలో అమలవుతున్నాయంటే వాటి ప్రభావం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.రంగం ఏదైనా తన ప్రత్యేకతను చాటి చెబుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న రాజకీయ నాయకులలో ఎప్పటికీ మొదటి స్థానం ఎన్టీఆర్ దే అని అన్నారు.ఆదివారం నాటికి ఎన్టీఆర్ మరణించి 30సంవత్సరాలు పూర్తవుతున్నా నేటి వరకు వర్ధంతిని కొనసాగిస్తున్నామన్నారురాబోయే కాలంలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని,ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదని ,ఆదిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కాగా వర్ధంతి సంస్మరణ సభలో కాంగ్రెస్,సిపిఎం నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు దుగ్గినపూడి కొండలరావు,చిర్రా భద్రయ్య,చిన్ని శ్రీనివాసరావు, జిల్లాయూత్ నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు ,మాజీ ఉపసర్పంచ్ ఎలగందుల మధు, వెంకటేశ్వర్లు,ఆళ్ల సత్యనారాయణ ,పెద్దమ్మ సత్యం,దిక్కు ముఖర్జీ,కోయ శేషయ్య ,నాగళ్ళ నాగేశ్వరరావు, ఎస్ కే బందెల్లి ,కాసాని లక్ష్మీనారాయణ,కంచి సాయివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చొల్లంగి అమావాస్య సందర్బంగా వివిధ గోశాలలకు దాణా వితరణ కార్యక్రమం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో విశేషమైన ఈరోజున (ఆదివారం తో కూడిన అమావాస్య ) పుష్య మాస చొల్లంగి అమావాస్య తిథిని పురస్కరించుకొని ఈరోజున నగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, మొక్కజొన్నల వ్యాపారులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.69,000=00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.46,000/–, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల వారికీ రూ 13,000/–, శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి గోశాల వారికి 8,000/– విలువ గల ట్రాక్టర్ వరిగడ్డిని, శ్రీ గుంటిమల్లేశ్వర స్వామి గోశాల మరియు శ్రీ శృంగేరి శారద పీఠం గోశాలల వారికి 2,000/– తదితర బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, పచ్చిగడ్డి తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, దేవరశెట్టి రామారావు,సూరినేటి మల్లేశం, మిట్టపల్లి ప్రభాకర్ రావు, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం ఉదయభాస్కర్, జంగిలి రమణ, జల్లేపల్లి శ్రీరాంరావు, పెనుగొండ ఉమా శంకర్, మైలవరపు భద్రయ్య, కారంశెట్టి నాగేశ్వర రావు, సుంకర యెల్లారావు, కందిబండ రమేష్ తదితర సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు శ్రీ ఓం నారాయణ గారు, శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్సులు, ధన్యవాదములు తెలిపినారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన

## -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తో పాటుగా నాయకుల బృందం కలిశారు.



# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన తుళ్లూరు బ్రహ్మయ్య



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా బ్రహ్మయ్య ప్రత్యేకంగా అభివాదం తెలియజేస్తూ, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన నేతగా గుర్తింపు పొందిన తుళ్లూరు బ్రహ్మయ్య, గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారు. అలాగే తెలుగుదేశం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు విస్తృత రాజకీయ పరిజ్ఞానాన్ని అందించింది. వివిధ రాజకీయ దశల్లో ప్రజలతో నిత్యం మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, అనుభవజ్ఞుడైన నాయకుడిగా తుళ్లూరు బ్రహ్మయ్య ఎక్కడున్నా సముచిత స్థానం కలిగి ఉంటారని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన పాత్ర భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం సంతరించుకోనున్నదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చలు జరిగాయని సమాచారం. ఈ సందర్భంగా తుళ్లూరు బ్రహ్మయ్య రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలకు పూర్తి మద్దతు ప్రకటించారు.

# పోడు భూములకు పట్టా హక్కు కల్పించాలి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పోడుపట్టా హక్కు కల్పించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావతు. సురేష్ నాయక్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన టేకులపల్లిశ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సేవాలాల్ సేన, జిల్లా కార్యవర్గ సమావేశం ,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 5వ తేదీ లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో, 12 వ తేదీ టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. జీవో 3 సుప్రీంకోర్టు రద్దు వల్ల ,గిరిజన నిరుద్యోగులు గణనీయంగా నష్టపోతున్నారని, మార్చి నెల 25వ తేదినుండి, 29వ తేదివరకు ,ఇల్లందు మండలం నుండి, భద్రాచలంఐటిడిఎ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. జీఓ 3 స్థానంలో కొత్త జీఓ తీసుకువచ్చి, గిరిజనులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో గిరిజనుల పాత్ర ప్రాముఖ్యమైనదని, ఏజెన్సీ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారని గుర్తు చేశారు. పోడు భూములకు పూర్తి సర్వే చేసి ,హక్కు పత్రాలు కల్పించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, మండల అధ్యక్షులు .బానోతు కిషన్ నాయక్, బోడ బాలు నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్, బోడ శేఖర్ నాయక్, ధరావత్. కొక్క నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్పూర్తితో పార్టీని పునర్నిర్మిస్తాం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–ప్రజా నాయకుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి స్పూర్తితొ తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిస్తామని టీడీపీ మండల అధ్యక్ష ,కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లందు అప్పారావు, నియోజకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నర్సింహులు అన్నారు. ఆదివారం సాయనపల్లి పంచాయతీ కేంద్రంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జండా ఆవిష్కరనాంతరం వారు మాట్లాడుతూ ఒకనాడు దేశంలో సాగుతున్న నియంతృత్వ పరిపాలన కు చరమగీతం పాడిన మహ నాయకుడు ఎన్టీఆర్ అని పార్టీ పెట్టిన ఆరు నెలల్లో అధికారంలోకీ వచ్చి చరిత్రాత్మక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నిలిచి తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారని అన్నారు. సామాన్యులకు రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు కల్పించి వారిని ఉన్నత స్తానాలకు తీసుకెళ్లారన్నారు. ఎన్టీఆర్ అమరత్వం తరవాత పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నదని,కానీ నేటికీ అభిమానులు కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని పార్టీ పునర్నిర్మాణం లో భాగస్వామ్యులు కావాలన్నారు. టిడిపి పార్టీ మద్దతు తో ఎమ్మెల్యేగా గెలిచి ఈరోజు తెలంగాణలో టిడిపి లెదని అంటున్న వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పలన్నారు. ఈ కార్యక్రమంలో వాగబోయిన రాములు,ఉశార్,నర్సయ్య,చిడం రమేష్, కత్తుల వెంకటేశ్వర్లు,శివ,కృష్ణ మురళీ,మోకళ నారాయణ,గడ్డం నారాయణ తదితరులు పాల్గొన్నారు .

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి




**– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )=క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.రామవరంలోని సాధన గ్రౌండ్ లో జరుగుతున్న లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్– 3 లో భాగంగా ఆదివారం యంగ్ స్టార్స్ లెవెన్ , టీచర్స్ లెవెన్ మధ్య జరిగిన కప్ క్రికెట్ మ్యాచ్ లో యంగ్ స్టార్స్ క్రీడాకారుడు కమల్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీ ని ప్రదానం చేశారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.40సంవత్సరాల పైబడిన వారి కోసం లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.గత రెండు సీజన్ ల వలె ఈ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.యంగ్ స్టార్స్ జట్టు క్రీడాకారులు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 10ఓవర్లలో 118 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన టీచర్స్ లెవెన్ జట్టు యంగ్ స్టార్స్ జట్టు కట్టుదిట్టమైన బౌలింగ్,ఫీల్డింగ్ చేయడంతో నిర్ణీత 10ఓవర్లలో 83 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ జట్టు 35పరుగుల తేడాతో గెలుపొందారు.ఈ కార్యక్రమంలో రాజు,లింగేష్,రమేష్, దుష్యంత్,రఫీ,శరత్,నున్న శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. సమాజమే దేవాలయం ,ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు, పరిచయం చేసిన మానవతావాదని ,నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన, సమతావాది స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని,ఆయన అడుగుజాడలలో తెలుగు తమ్ముళ్లు నడుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోరంట్ల రవి, గుడిపూడి కృష్ణార్జునరావ్, ఏపూరి వెంకన్న, కూచిపూడి నాగయ్య, రాయల రాజేష్,మూడ్ కుమార్, రాయల నాగయ్య, బొగ్గారపు అజయ్, తోటకూరి జయంత్, సామినేని సతీష్, తోటకూరి సందీప్, గుడిపూడి హరీష్, బోడ హిమ సాయి, నెల్లూరి శ్రీను, రాయల శ్రీవాస్, రాయల ఉద్యన్ అర్రివ్, తోటకూరి ఆయుష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జెండా... ప్రజలకు అండ

**– గులాబీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి**





ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)-ఇల్లందు అభివృద్ధి చెందాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గెలిపించాలని ని మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్, వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని వార్డులలో విస్తృత పర్యటన చేశారు. 3,5, 6,7,8,9,10లి వార్డులలో వారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ ఓటర్లను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ నాయక్ మాట్లాడుతూ..అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించి మీ ఇంటి ముందుకు వచ్చామని, 1987 లో మున్సిపాలిటీగా ఏర్పడ్డ ఇల్లందు మున్సిపాలిటీని కోట్లాది రూపాయల నిధులతో 2023 గులాబీ ప్రభుత్వ హయాంలో, తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సహకారంతో, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ సూచనతో తీర్చిదిద్దడం జరిగిందని, ఎన్నో ఎళ్లుగా అంధకారంలో ఉన్న ఇల్లందు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,2023కి ముందు ఇల్లందు ప్రాంతం ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది అనేది విజ్ఞులైన ఓటర్లు ఆలోచించాలని కోరారు. ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఇల్లందు మున్సిపాలిటీకి తీసుకువచ్చిన అభివృద్ధి పని ఏమిటి అని ఆలోచించాలని సూచించారు. మాయ మాటలతో గారడి చేసే హామీలతో మీ ఇళ్ళ ముందుకు వచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులను మరోసారి నమ్మి మోసపోతే, పట్టణాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా పదవుల కొరకు ఆరాటపడుతున్న వారి చేతిలో ఇల్లందు మున్సిపాలిటీ పెడితే పిచ్చోల్ల చేతిలో రాయి లాగా మారిపోయి, అభివృద్ధిలో మళ్లీ వెనుకంజలోకి వెళ్లి పోతామని, అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాల కాలం అవుతున్న కూడా ఇప్పటివరకు మున్సిపాలిటీలోని వార్డులను పట్టించుకున్న పాపాన పోలేదు అని, కావున విజ్ఞులైన ఇల్లందు పట్టణ ఓటర్లు ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టి గులాబీ పార్టీని ఆశీర్వదించాలని ఎక్కడైతే గులాబీ జెండా ఎగురుతుందో అక్కడ మాత్రమే అభివృద్ధి కనిపిస్తుందని సూచిస్తూ పార్టీని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, దీ=ా పార్టీ ఇల్లందు పట్టణ సీనియర్ నాయకులు జె.కె.శ్రీను,ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, ఏడో వార్డు మాజీ కౌన్సిలర్ సామల మాధవి, ఎనిమిదవ వార్డు ఇంఛార్జ్ పాలడుగు రాజశేఖర్, 9వ వార్డు కడగండ్ల నారాయణమ్మ, 3వ వార్డ్ కొక్కు సరిత, మరియు భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## చలో కామ్రేడ్ చలో ఖమ్మం సభకు బయలుదేరిన పార్టీ నాయకులు.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు వరకు ,చలో కామ్రేడ్, చలో ఖమ్మం భారీ బహిరంగ సభకు టేకులపల్లి మండల కేంద్రం నుండి సిపిఐ పార్టీ శ్రేణులు ఆదివారం వెళు తున్నట్లు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయితా శ్రీరాములు ,నాగార్జున చారి, డేగల .రమేష్, భాస్కర్ ,శ్రీను ,సుందర్ పాల్ ,మధు ,సతీష్ ,రవీందర్ ,చింత కన్నయ్య, నాగేశ్వరావు ,యువరాజు, ఇందిరా, సుగుణ, అరుణ ,మల్లేశ్వరి, నరసమ్మ, వెంకటరమణ, మోతి, సోనీ ,కృష్ణవేణి ,జయమ్మ ,అవంతిక, లలిత ,బిచ్చలి ,విజయ ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులను సన్మానించిన గ్రామస్తులు...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని పెంట్లం గ్రామానికి చెందిన నలుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వారిని ఆదివారం పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ కారం శివ అధ్యక్షతన గ్రామస్తులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలో నలుగురు యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారికి శు భాకాంక్షలు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. బన్నె కవిత బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్, కేంద్ర రక్షణ దళం కానిస్టేబుల్ గా వెంగళ హరీష్- ఓర్సు గోపి కి సిఐఎస్ఎఫ్, సున్నం వెంకటేష్ బిఎస్ఎఫ్, లో ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తేజావత్ వస్త్రం, గ్రామ ఉద్యోగస్తులు సోయం రాంబాబు, పసుపులేటి కృష్ణ, పరికల జగన్నాథం, గ్రామ పెద్దలు ఈదూరి మధుసూదన్ శర్మ, కంచు రామకృష్ణ భూపతి నరసింహారావు, ప్రకాష్, గ్రామ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయ నేత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

అశ్వాపురం ఎ సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన దిగ్విజయ నేత, మాజీ ముఖ్యమంత్రి, సినీ రంగంలో నటసార్వభౌముడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని అశ్వాపురం మండలంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి అశ్వాపురం పంచాయతీ ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ అని, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడింది.





## యదార్ధ కథనాలకు నిలువెత్తు నిదర్శనం సూర్య

**– నిజాలను నిర్భయంగా ప్రచురిస్తున్న సూర్య దినపత్రిక**

ఆళ్లపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-ప్రజా సమస్యలపై సంచలన కథనాలను నిజాలను నిర్భయంగా రాస్తూ అటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై సంచలన వార్తలను ప్రచురిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి దిక్సూచి వ్యవహరిస్తూ సూర్య దినపత్రిక గత 20 సంవత్సరాలుగా పత్రిక రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక కథనం సంతరించుకొని సాగుతుందని తహసిల్దార్ రాఘవరెడ్డి,ఎంపీడీవో ధీరావత్ శ్రీనివాస్,ఎంఈఓ కొమరం శాంతారావు,ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా చేశారు. సాంస్కృతి సంప్రదాయాలను అలాగే భక్తి తదితర అంశాలను ప్రజల ముంగిట్లోకి ఉదయాన్నే తీసుకువెళ్తున్న సూర్య పత్రిక యజమాన్యానికి,పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వఅధికారులు,రాజకీయ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎర్రయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్,ప్రజాజ్యోతి రిపోర్టర్ సద్గుణచారి తదితరులు పాల్గొన్నారు.



## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు

**-- 12 కేసులు నమోదు**

**--- తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్**





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం, అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు . ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించినట్లు తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

# ఎన్టీఆర్ కు నివాళులర్పించిన పార్టీ శ్రేణులు, అభిమానులు

- పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసిన మహనీయుడు
- ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు ఇవ్వాలి
- కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని)



కొత్తగూడెంసూర్య (మేజర్ న్యూస్)-తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఆ పార్టీ అభిమానులు శ్రేణులు ఘనంగా నివాళు లర్పించారు. మండల కేంద్రమైన సుజాతనగర్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయడమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు గుడ్డ, నీడ అనే నినాదంతో ఎంతోమంది పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలల విస్తరింపజేసిన గొప్ప నాయకుడన్నారు. పటేల్,పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన గొప్ప నేత, నందమూరి తారక రామారావుని, దేశం లోనే మొట్ట మొదట సారి ఆస్తి లో ఆడపిల్లలకు సామాన హక్కు కలిపించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడల్లో యువతను ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య లక్ష్యం

- కరకగూడెం యూత్ టీంకు వాలీబాల్ కిట్ అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారు..



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్ ) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కరకగూడెం యూత్ టీంకు వాలీబాల్ కిట్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువత అభివృద్ధి, క్రీడా రంగ ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని తెలిపారు..గ్రామీణ ప్రాంత యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత , మండల నాయకులు ఎర్ర సురేష్ , జలగం కృష్ణ , కునుసోత్ సాగర్ ,పడిగ సమ్మయ్య , గొగ్గలీ రవి , కొమరం వెంకటేశ్వర్లు ,భూక్య రామదాసు ,గొగ్గలి కార్తీక్ ,కార్యకర్తలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయంగా టిడిపి తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం





- ఎన్టీఆర్ విగ్రహానికి అంజలి ఘటించిన వివిధ పార్టీల నాయకులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)తన అద్భుతమైన నటనతో తెలుగు ప్రజలచే జేజే లు అందుకున్న నటుడు నందమూరి తారక రామారావు అని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పేర్కొన్నారు.ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజీ రమేష్ తదితర నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా పార్టీని ప్రకటించిన తొమ్మిది నెలలోనే ప్రజల ఆదరణతో ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఒక చరిత్రని తెలిపారు.తెలుగుదేశం పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా సమూచిత స్థానం లభించిందని పేర్కొన్నారు.సొసైటీ మాజీ చైర్మన్లు పోలుదాసు కృష్ణమూర్తి,కొమ్మినేని పాండురంగారావు,మాజీ ఎంపీటీసీ సాయిల నాగేశ్వరావు,దుద్దుకూరి నాగేశ్వరావు, కృష్ణ ప్రసాద్,తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దశదినకర్మలకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్). మండల పరిధిలోని దేవల్లగూడెం గ్రామానికి చెందిన ఇర్ప పాపారావు ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. రోలగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ, శ్రీను దంపతులు దశదిన కర్మలకు 2500 విలువ గల 15 కేజీల మంచి నూనె, తో పాటు ఇతర నిత్యావసర వస్తువులను అందించి మానవత్వం చాటుకున్నారు.

# మిషన్ భగీరథ నీరు నేలపాలు

- అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ లీకేజి

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )-మండల పరిధిలోని మర్కోడు గ్రామ చివరలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో సాయంత్రం 6 గంటల సమయంలో మిషన్ పైపు లీకేజై అర్ధగంటసేపు నీరు ఎగిసిపడి రోడ్డుపై నీళ్లు పారుతూ కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లడంతో రైతులు దిగాలు చెందారు.మిషన్ భగీరథ నీరు లీకేజీ సంబంధిత అధికారులు ఎవరు చూడకపోవడంతో వృధాగా రాత్రంతా జల్లేరు వాగులోకి భగీరథ నీరు ప్రవేశించాయి.ఇప్పటికైనా భగీరథ అధికారులు మరమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.